# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 28.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 94 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ఏకాదశి

శనివారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-07. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి పగలు 2-49 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 3-38 వరకు. వర్జ్యం: పగలు 3-22 నుంచి సాయంత్రం 5-08 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-06 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: రాత్రి 1-52 నుంచి రాత్రి 3-37 వరకు.


- లెబనాన్ సరిహద్దులో యుద్ధట్యాంకులు
- స్కూళ్ల సమీపంలో జంక్‌ఫుడ్‌పై నిషేధం
- 'ఐవీఎఫ్' పిల్లలకు గుండె సమస్యలు
- మధుమేహానికి చెక్‌పెట్టే వరి వంగడం
- నీట మునిగిన చైనా అణు జలాంతర్గామి!

..లోపలి పేజీల్లో



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


# మంత్రి పొంగులేటిపై ఈడీ రెయిడ్

## నివాసాలు, ఆఫీసులపై ఏకకాలంలో దాడులు

తీవ్ర ఆర్థిక నేరాల్లో పొంగులేటి కుటుంబం!

రూ.600-800 కోట్ల అక్రమాల గుర్తింపు?


*పొద్దున లేస్తే నీతులు వల్లించే కాంగ్రెస్ సర్కార్‌లోని కీలక మంత్రి అడ్డంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి దొరికిపోయారు. గత కొంతకాలంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాపార సామ్రాజ్యంపై వరుస ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈడీ శుక్రవారం దాడులు జరిపింది. హైదరాబాద్‌లోని పొంగులేటి, ఆయన కుమారుడు హర్షారెడ్డి నివాసాలు, కార్యాలయాలపై ఏకకాలంలో ఈ దాడులు జరపడం సంచలనం సృష్టించింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన సోదాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. శనివారం కూడా ఈ సోదాలు కొనసాగే అవకాశం ఉన్నదని అధికార వర్గాలు చెప్తున్నాయి.*

రాష్ట్రంలోని రాజకీయ ప్రముఖుడిపై ఇటీవలికాలంలో ఈ స్థాయిలో దాడులు జరగడం ఇదే తొలిసారి. సోదాలకు సంబంధించి ఈడీ వర్గాల నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడనప్పటికీ.. పెద్దఎత్తున అక్రమాలను గుర్తించినట్టు ప్రాథమికంగా తెలిసింది. సోదాల సందర్భంగా మూడుసార్లు కరెన్సీ లెక్కింపు యంత్రాలను పొంగులేటి నివాసంలోకి ఈడీ సిబ్బంది తీసుకెళ్లడాన్ని బట్టి పెద్దఎత్తున కరెన్సీని కూడా కనుగొని ఉంటారని భావిస్తున్నారు. బోగస్ కంపెనీలతో విదేశాలకు హవాలా మార్గాల ద్వారా పెద్దఎత్తున నగదును తరలించినట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. టీడీఎస్ అక్రమాలు సహా పలు అంశాలపై ఈడీ అధికారులు విచారణ జరుపుతున్నారు. రూ.600 నుంచి 800 కోట్ల మేర అక్రమ లావాదేవీలను అధికారులు కనుగొన్నట్టు వార్తలు వెలువడుతున్నాయి.

పొంగులేటి వ్యవహారాలకు సంబంధించిన కీలక పత్రాలు ఈ సోదాల్లో ఈడీకి హస్తగతమైనట్టు విశ్వసనీయ సమాచారం. తెలంగాణలో విపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలను ఇటీవల కాంగ్రెస్‌లో చేర్చుకోవడం వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ ఫిరాయింపుల వెనుక పెద్దఎత్తున కోట్లు చేతులు మారినట్టు విమర్శలు కూడా వచ్చాయి. ఈ పరిణామాలకు సంబంధించి కొన్ని ఆధారాలను ఈడీ స్వాధీనం చేసుకున్నట్టు, వీటి ఆధారంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల మీద కూడా త్వరలో దృష్టి సారించనున్నట్టు చెప్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఢిల్లీలోని హైకమాండ్‌కు రాష్ట్రం నుంచి అందిన భారీ మొత్తాలకు సంబంధించిన ఆధారాలు కూడా ఈడీకి చేజిక్కినట్టు అనుమానిస్తున్నారు.



జూబ్లీహిల్స్‌లో రోడ్ నం 17లోని పొంగులేటి నివాసంలో సోదాల సమయంలో నోట్ల లెక్కింపు మిషన్‌ను తీసుకువెళ్తున్న ఈడీ సిబ్బంది



బంజారాహిల్స్‌లో రోడ్ నెం 10లోని రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఆఫీసు నుంచి డబ్బు ఉన్నట్టుగా భావిస్తున్న సంచిని తీసుకువెళ్తున్న కంపెనీ సిబ్బంది

- అర్ధరాత్రి దాకా 16 గంటలు ఈడీ సోదాలు
- సీఆర్పీఎఫ్ భద్రత నడుమ బృందాల తనిఖీలు
- పొంగులేటి కుమారుడు హర్షపై ప్రశ్నల వర్షం
- ఆడిటర్‌ను పిలిపించి నిలదీసిన అధికారులు
- భారీ ఎత్తున నగదు, కీలక పత్రాల స్వాధీనం!
- పొంగులేటి నివాసంలో భారీగా నగదు?
- సోదాల నడుమే 3 కౌంటింగ్ మిషన్ల రాక
- ఒకదాని తర్వాత మరొకటి తెప్పించిన వైనం
- రాఘవ ఆఫీసు నుంచి కీలక ఫైళ్లు మాయం
- ముందే రహస్య ప్రాంతాలకు తరలింపు
- హార్డ్‌డిస్కులు, సీపీయూలు బయటకు..
- పొద్దున్నే ఇంటి నుంచి వెళ్లిన పొంగులేటి
- ఈడీ అధికారులు రాకముందే బయటకు
- మంత్రుల క్వార్టర్స్‌లోని ఆఫీసులో మకాం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మంత్రి వర్గంలో కీలకంగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుటుంబానికి చెందిన రాఘవ ఇన్‌ఫ్రా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌లతోపాటు పలు కంపెనీలపై అనేక ఆరోపణలున్న విషయం తెల్సిందే. ఇప్పటికే ఐటీ, కస్టమ్స్ వంటి దర్యాప్తు సంస్థలు గతంలో సోదాలు నిర్వహించగా తాజాగా ఈడీ రంగ ప్రవేశం చేయడం కలకలం రేపుతున్నది. ఈ దాడులకు సంబంధించి శుక్రవారం ఉదయాన్నే మంత్రి పొంగులేటికి సమాచారం అందిందని, ఆ మేరకు ఆయన తన కార్యాలయాలను అప్రమత్తం చేశారని ప్రచారం జరుగుతున్నది. శ్రీనివాసరెడ్డి ప్రస్తుతం హిమాయత్‌సాగర్ బఫర్‌జోన్‌లోని తన ఇంట్లో ఉంటున్నారు. కొడుకు › 2వ పేజీలో





### ఈడీ సోదాల కంటే ముందు..?

పొంగులేటి కుటుంబానికి చెందిన నివాసాలు, ఆఫీసులపై ఈడీ శుక్రవారం ఉదయం సోదాలు జరుపడానికి ముందు పెద్ద కసరత్తు జరిగినట్టు ఢిల్లీలోని ఉన్నత స్థాయి వర్గాలు పేర్కొన్నాయి. ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్‌ఐయూ)కి చెందిన రెండు బృందాలు పొంగులేటి కంపెనీలు, ఆస్తులపై వివరాలను సేకరించినట్టు సమాచారం.

**స్టెప్ - 1**

కలెక్షన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ – పొంగులేటి కంపెనీలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎఫ్‌ఐయూ సేకరించింది.

- క్యాష్ ట్రాన్సాక్షన్ రిపోర్ట్స్ (సీటీఆర్స్)
- క్రాస్ బోర్డర్ వైర్ ట్రాన్స్‌ఫర్ రిపోర్ట్స్ (సీబీడబ్ల్యూటీఆర్స్)
- రిపోర్ట్స్ ఆన్ పర్చేస్ ఆర్ సేల్ ఆఫ్ ఇమ్మూవబుల్ ప్రాపర్టీ (ఐపీఆర్స్)
- సస్పీషియస్ (అనుమానాస్పద) ట్రాన్సాక్షన్ రిపోర్ట్స్ (ఎస్‌టీఆర్స్)

**స్టెప్ - 2**

ఎనాలిసిస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ – పొంగులేటి కంపెనీలు మనీలాండరింగ్, ఇతరత్రా తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడ్డాయా? లేదా? అనే వివరాలను ఎఫ్‌ఐయూ పూర్తిగా విశ్లేషించింది.

**స్టెప్ - 3**

షేరింగ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ – పొంగులేటి కంపెనీలకు సంబంధించిన ఆర్థిక నేరాల ఆరోపణల చిట్టాను ఎఫ్‌ఐయూ ఈడీ అధికారులకు చేరవేసింది.

**స్టెప్ - 4**

ఎఫ్‌ఐయూ నుంచి కచ్చితమైన సమాచారం అందుకున్న ఈడీ అధికారులు శుక్రవారం ఉదయం పొంగులేటి కుటుంబం నివాసాలు, ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు.



# హైడ్రా గోబ్యాక్.. సీఎం డౌన్ డౌన్!

**నినాదాల హోరు.. కన్నీటితో నిండుతున్న మూసీ నది.. సర్వనాశనమైపోతవ్ రేవంత్ అని శాపనార్థాలు**



- **రాధమ్మ వేదన**

ఈమె పేరు రాధ. ఉండేది హైదరాబాద్ చైతన్యపురిలోని కొత్తపేటలో. ఈమె ఇల్లు మూసీ నది పరివాహక ప్రాంతంలో ఉందంటూ అధికారులు శుక్రవారం ఎర్రగుర్తు పెట్టారు. ఇంటిని కూల్చేస్తామని నోటీసులిచ్చారు. ఈమెకు ముగ్గురు ఆడ పిల్లలు. 'నేను వాళ్ల పెళ్లి చేయాల్సి ఉంది. దయచేసి నన్ను, నా ఇంటిని వదిలేయండి. మీ కాళ్లు పట్టుకుంటా, దండం పెడతా' అని ఆమె కన్నీరుమున్నీరవుతున్నది. ఆమె గోడు వినేవారెవరు!



శుక్రవారం హైదరాబాద్ చైతన్యపురి కొత్తపేటలో హైడ్రా మార్కింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన స్థానికులు

- హైదరాబాద్ మూసీ తీరంలో తీవ్ర ఉద్రిక్తత
- సర్వేలను అడ్డుకుని స్థానికుల ఆందోళనలు
- రోడ్లపై బైఠాయింపు.. భారీగా ట్రాఫిక్‌జామ్
- ఆపితే లోపలేస్తమంటూ పోలీసుల బెదిరింపు
- మీ అన్న తిరుపతిరెడ్డి ఇల్లు కూలగొట్టవా?
- ఇండ్ల జోలికివస్తే ఊరుకోమని హెచ్చరికలు
- నేడు, రేపు కూల్చివేతలకు రంగం సిద్ధం
- బుల్డోజర్ బృందాలకు అర్ధరాత్రి సందేశాలు?

*'రేవంత్.. మా ఇల్లేమైనా నీ అయ్యజాగీరా.. అవ్వజాగీరా.. ఒక్కసారి పబ్లిక్‌లోకి వచ్చి చూడు.. చెప్పతీసుకుని కొడ్తం.. ఐదేండ్లు ఉండి పోయేటోనివి.. మాజోలికెందుకొస్తున్నవ్..!' ఇది సీఎం రేవంత్‌పై వెల్లువెత్తిన ప్రజాగ్రహం.*

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): హైడ్రా గోబ్యాక్.. గోబ్యాక్..! సీఎం డౌన్ డౌన్..! సర్వనాశనమైపోతవ్ రేవంత్‌రెడ్డి.. ! ఇవి మూసీ పరివాహక ప్రాంతంలో హోరెత్తిన నినాదాలు. మూసీ పరివాహక కాలనీలలో ఉద్రిక్త పరిస్థితులు › 10వ పేజీలో

### అర్ధరాత్రి బస్తీల్లో గస్తీ

- వెంటాడుతున్న కూల్చివేతల భయం
- రాత్రుళ్లు కాపలా ఉంటున్న స్థానికులు › 11
- శత్రుదేశంపై దాడుల్లా సీఎం కక్ష: బాధితులు



### మీకు అంత దూకుడెందుకు?

రంగనాథ్.. కోర్టుకు రండి

- అంత హడావుడిగా కూల్చేయడం ఏమిటి?
- శనివారం నోటీసిచ్చి తెల్లారే కూలుస్తరా?
- బాధితులకు మీరు గడువు ఎందుకివ్వరు?
- హైకోర్టు ఉత్తర్వులున్నా లెక్కచేయరా?
- అసలు హైడ్రాకు చట్టబద్ధత ఏముంది?
- అది కేవలం ఒక ప్రభుత్వ ఏజెన్సీనే కదా?
- మా ప్రశ్నలకు స్వయంగా వివరణివ్వండి
- హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు
- తదుపరి విచారణ 30వ తేదీకి వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): హైడ్రా తీరుపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ నిర్మాణాల పేరుతో హడావుడిగా ఎందుకు కూల్చివేత చర్యలు చేపడుతున్నారని, కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించింది. 'ఈ రోజు › 11వ పేజీలో

- 'హైడ్రా' చేసిన హత్య




### బుల్డోజర్ హెచ్చరిక బుచ్చమ్మ లేదిక!

- ఇల్లు ఎఫ్టీఎల్‌లో ఉన్నదని హైడ్రా వార్నింగ్
- ఆ ఇల్లు ముగ్గురు కూతుళ్లకు ఇచ్చిన కట్నం
- దాన్ని కూల్చేస్తారనే భయంతో ఉరేసుకున్న మహిళ
- కూకట్‌పల్లి నల్ల చెరువు పరిధిలో పెను విషాదం
- రేవంత్ వల్లే మా అమ్మ ప్రాణం పోయింది: బిడ్డలు

మూసాపేట, సెప్టెంబర్27: హైదరాబాద్‌లో దూకుడుతో ఉన్న హైడ్రా ఓ మహిళ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నది. తన కూతుళ్లకు వరకట్నంగా ఇచ్చిన ఇల్లు చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదన్న అధికారుల హెచ్చరికలు ఆమెను భయాందోళనకు గురిచేశాయి. తమ కూతుళ్ల కుటుంబాలకు ఆధారం పోతుందన్న బెంగతో ఉరేసుకొని ప్రాణమే తీసుకున్నది. హైడ్రా చర్యలతో కట్టుబట్టలతో బజారున పడుతూ దుఃఖసాగరంలో ఎన్నో బాధిత కుటుంబాలు మునిగిపోతుండగా, ఏకంగా ఓ మహిళ › 10వ పేజీలో

### ముడా స్కామ్‌లో ఏ-1గా సీఎం సిద్ధరామయ్య › 7

- ఏ2గా ఆయన భార్య పార్వతి
- లోకాయుక్త పోలీసుల ఎఫ్‌ఐఆర్



### మరో 2 వేల కోట్ల అప్పుకు బాండ్లు

- అక్టోబర్ నెల అప్పుతో ప్రారంభం!
- ఈ నెలలో ఇప్పటికే రూ.4,500 కోట్లు
- తొమ్మిది నెలల్లో రూ.71,495 కోట్ల అప్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): అధికారానికి వచ్చిన నాటి నుంచి అప్పులతోనే పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మరో రూ.2,000 కోట్ల రుణం తీసుకోవడానికి సిద్ధమవుతున్నది. వచ్చే నెల ఒకటో తేదీన మరో రూ.2,000 కోట్ల అప్పు సమీకరించుకొనేందుకు కసరత్తు ప్రారంభించింది. రూ.1,500 కోట్ల విలువైన బాండ్‌ను 15 ఏండ్ల కాలానికి, రూ.500 కోట్ల విలువైన బాండ్‌ను 18 ఏండ్ల కాలానికి రాష్ట్ర ఆర్థికశాఖ రిజర్వు బ్యాంకుకు జారీచేసింది. ఈ బాండ్‌ను అక్టోబర్ ఒకటిన ఆర్బీఐ వేలం వేయనున్నది. అనంతరం ఆ మొత్తం రాష్ట్ర ఖజానాకు › 8వ పేజీలో



### ఆటోడ్రైవర్ ఆత్మహత్య › 8

- గిరాకీ లేక, ఈఎంఐ కట్టలేక ప్రాణం బలి
- మేడ్చల్ జిల్లా మల్లాపూర్‌లో ఘటన

### గురుకుల విద్యార్థి కన్నుమూత

ములుగు జిల్లాలో దారుణం › 13

### డిప్యూటీ సీఎం నివాసంలో దొంగతనం

హైదరాబాద్ (ఖైరతాబాద్), సెప్టెంబర్ 27: ఉప ముఖ్యమంత్రి భట్టి ఇంట్లో దొంగలు పడ్డారు. బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లారు. ఇంట్లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న వ్యక్తే ఈ దొంగతనానికి పాల్పడినట్టు పోలీసుల విచారణలో తేలింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14 బీఎన్‌రెడ్డి కాలనీలో భట్టి విక్రమార్కకు సొంత ఇల్లు ఉన్నది. అయితే ప్రభుత్వం కేటాయించిన ప్రజాభవన్‌లో ప్రస్తుతం భట్టి కుటుంబం నివాసముంటున్నది. ఈ క్రమంలో బంజారాహిల్స్‌లోని ఇంటి వద్ద బీహార్‌కు చెందిన రోషన్‌కుమార్ మండల్ అనే వ్యక్తిని వాచ్‌మన్‌గా ఉంచారు. ఇదే అదునుగా భావించిన రోషన్‌కుమార్ తనకు తెలిసిన ఉదయ్‌కుమార్‌తో కలిసి › 8వ పేజీలో



రైతుల రుణమాఫీ కోసం సిద్దిపేట జిల్లా నంగనూరులో జరిగిన భారీ ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్

### ఎనుముల రేవంత్ కాదు.. ఎగవేతల రేవంత్

- దసరాలోగా రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోతే సచివాలయం ముట్టడిస్తం.. అసెంబ్లీనీ స్తంభింపజేస్తం
- రైతులకిచ్చిన ఒక్క హామీనీ కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చలె
- కాళేశ్వరం కూలిందా..? మల్లన్నసాగర్‌కు వచ్చి చూడు
- రేవంత్‌కు కూల్చుడు తప్ప కట్టుడు తెల్వదు: హరీశ్ › 3

*హరీశ్‌రావు ఏడ నిద్రపోతున్నడు.. రాజీనామా ఎప్పుడు చేస్తవ్.. అని రేవంత్‌రెడ్డి అడుగుతున్నడు. నీ గుండెల్లో నిద్రపోతున్న రేవంత్‌రెడ్డీ.. రైతులకు రుణమాఫీ జరిగేదాకా నిన్ను విడిచిపెట్టను.*

-హరీశ్‌రావు